విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 01 ఫిబ్రవరి 2024 8 పేజీలు

ఎవరైతే నాకేంటి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఒంగోలు ఎంపీ అభ్యర్థి ఎవరైతే నాకేంటి... నా పని నేను చేసుకుంటా... ఎంపీగా మాగుంట శ్రీనివాసరెడ్డి అయితే బాగుంటుందని నా అభిప్రాయం. ఆయన అయితే అందరికి మంచిదని జిల్లాలోని మిగిలిన ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు అడుగుతున్నారు. వారికోసం నేను అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళా. వారంతా మౌనంగా ఉన్నారు. నేనొక్కడినే ప్రశ్నించినట్టుగా ఉంది. కానీ నేను అధిష్టానం నిర్ణయానికి కట్టుబడే ఉన్నా. ఎంపీ అభ్యర్థిగా ఎవరు వచ్చినా నాకు అనవసరం. నా పని నేను చేసుకుంటా అంటూ మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన ఒంగోలులో మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ మధ్య కాలంలో అధిష్టానం నేను ధిక్కరిస్తున్నట్లు ముఖ్యమంత్రి నన్ను పిలిచినా నేను వెళ్లనట్లు రకరకాల కథనాలు నా మీద వస్తున్నాయి. నేను ఎంపీ మాగుంట అయితే బాగుంటది అనే విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన మాట వాస్తవమే. అది నా ఒక్కడి అభిప్రాయం కాదు. జిల్లాలో పార్టీ నాయకులందరి అభిప్రాయమని తెలిపారు. అయితే కొంతమంది ఈ విషయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లడం లేదు. నేనొక్కడినే తీసుకెళ్తున్నా. మిగితా వాళ్లు సైలెంట్‌గా ఉంటున్నారు. నేనొక్కడినే ప్రశ్నించిన వాడిని అవుతున్నానని బాలినేని ఆవేదన వ్యక్తం చేశారు. నేను అందరి శ్రేయస్సు కోసం అడుగుతున్నానే తప్ప నా ఒక్కడి కోసం మాగుంట కావాలని అడగటం లేదని అన్నారు. మిగితా వాళ్ల పట్టీపట్టనట్లు ఉన్నప్పుడు నాకు మాత్రం ఎందుకని మిగతా 2లో ...

- అందరికోసం మాగుంట కావాలని అడిగా
- మిగితా వాళ్లు పట్టీపట్టనట్లుగా ఉన్నారు
- వారు పట్టించుకోనప్పుడు నాకు మాత్రం ఎందుకు
- అధిష్టానం దృష్టిలో నేనొక్కడినే ప్రశ్నించినట్లుంది
- అధిష్టాన నిర్ణయానికి కట్టుబడి ఉంటా
- ఒంగోలులో 25 వేల మందికి పట్టాలు ఇవ్వడం నా లక్ష్యం
- ఎంపీ అభ్యర్థి ఎవరొచ్చినా నాకు అభ్యంతరం లేదు
- నా పని నేను చేసుకుంటా
- మీడియాతో మాజీ మంత్రి బాలినేని

ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి...?



విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చిత్తూరు జిల్లా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు దాదాపు ఖరారు అయ్యింది. నేడో రేపో అధికారికంగా ప్రకటించనున్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడు. జగన్మోహన్‌రెడ్డి వ్యాపారాల్లో భాస్కర్‌రెడ్డికి కొంత వాటా ఉన్నట్లు తెలుస్తుంది. చంద్రగిరి నియోజకవర్గం నుంచి ఈసారి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు మోహిత్‌రెడ్డి బరిలో మిగతా 2లో ...

ప్రజలను మభ్యపెట్టడానికి వైసీపీ కుట్ర

- వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాలేదు
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ఇంకా పూర్తి కాలేదు 2024 ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టడానికి వైసీపీ చేసే కుట్ర అని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ ప్రభుత్వంపై మండిపడ్డారు. బుధవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2023 అక్టోబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు ఇచ్చి 2024 ఎన్నికల్లో ఓట్లు అడగడానికి వస్తానని మార్కాపురంలో జరిగిన సభలో హామీ ఇచ్చారన్నారు. చివరిసారిగా మార్కాపురం ప్రజానీకానికి హామీ ఇచ్చారు. ఆ హామీ కూడా నెరవేరని పరిస్థితి ఉందని అన్నారు. 2024 ఫిబ్రవరి నెల వచ్చింది ఇప్పటికి వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కాలేదు, నీళ్లు ఇవ్వడానికి అవకాశం లేదు, నిర్వాసితులు ముంపు గ్రామాల్లోని ఉంటున్నారు, ఏది పరిష్కారం చేయకుండా ప్రాజెక్టు పూర్తయింది నీళ్లు ఇస్తున్నామని ప్రజలను మోసగించడం మిగతా 2లో ...

గుడ్ న్యూస్ వస్తుంది అప్పటి వరకు ఆగండి : మద్దిశెట్టి 2లో..

డిమాండ్ల అమలు కోసం నిరవధిక సమ్మె

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర జె.ఏ.సి పిలుపు మేరకు వైఎస్ఆర్ క్రాంతిపదంలో పనిచేస్తున్న ఎమ్.ఎస్.సి.లు, కమ్యూనిటీ సర్వేయర్లు, సి.సి లు, ఏ.పి.ఎమ్‌లు, డి.పి.ఎమ్‌లు జిల్లా జె.ఏ.సిగా ఏర్పడి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మె చేస్తున్నారు. పట్టణంలోని ఇండోర్ స్టేడియం ఎదురు దీక్షా శిబిరం వద్ద ప్రకాశరావు, రాజశేఖర్, బాటసారి, వెంకటేశ్వర్లు, సాంబయ్యలు రిలే నిరాహారదీక్షలో బుధవారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. అంటరాని నిర్మూల సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చార్వాక మాట్లాడుతూ 23 సంవత్సరాల నుండి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాల అమలులో ప్రధాన పాత్ర పోషిస్తూ గ్రామీణ పేద మహిళల అభ్యున్నతికి కృషిచేస్తున్న సెర్ప్ సిబ్బందికి ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ ద్వారా అధికారంలోకి వచ్చిన వెంటనే పర్మినెంట్ చేస్తానని అసంబ్లీలో చెప్పారన్నారు. కానీ 5 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇంత వరకు హామీ నిలబెట్టుకోనందున సమ్మెకు చేపట్టినట్లు తెలిపారు. దీక్షపరులు మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ కొరకు మంత్రి సబ్ కమిటీ ద్వారా సెర్ప్ సంస్థను ప్రభుత్వ సంస్థగా గుర్తించి సెర్ప్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు కేడర్ ఫిక్స్ చేస్తూ పేస్కేలు అమలు చేసి సర్వీసు రెగ్యులర్ చేయాలన్నారు. సెర్ప్ ఉద్యోగుల సర్వీస్ మిగతా 2లో ...

నామినేషన్ల స్వీకరణ వరకు ఓటర్ల నమోదు

కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర - బాపట్ల : సాధారణ ఎన్నికలలో నామినేషన్ల స్వీకరణ వరకు నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో సమావేశం జరిగింది.హోమ్ ఓటింగ్ వంటి నూతన విధానం అమలులోకి రానుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. 80 సంవత్సరాలు దాటిన వృద్ధులు, దివ్యాంగులు ముందస్తుగా దరఖాస్తు చేసుకుంటే అలాంటి వారికి నూతన విధానం ద్వారా ఇంటి వద్దనే తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. స్థానికంగా నివాసం ఉండే వారందరికీ ఓటు హక్కు తప్పనిసరిగా కల్పించడమే ఎన్నికల కమిషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. డిసెంబర్ 9వ తేదీ నుంచి ఇప్పటివరకు మొత్తం 39,412 దరఖాస్తులు వచ్చాయన్నారు. నూతన ఓటర్ల దరఖాస్తులతో పాటు చిరునామాల మార్పులు, చేర్పులు దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిలో 5,083 దరఖాస్తులు తిరస్కరించగా, 8,818 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఎన్నికల కొరకు ఈవీఎం యంత్రాలు పంపిణీ, స్ట్రాంగ్ రూమ్ లు ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఎంపిక చేసి రాష్ట్ర ఎన్నికల అధికారులకు నివేదిక పంపామన్నారు. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతులు వస్తే కమిషన్ మార్గదర్శకాల అనుసరించి అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకట రమణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణ కాంత్, ఆప్ పార్టీ నాయకులు బాలాజీ, బి.ఎస్.పి నాయకులు కె. కోటేశ్వరరావు, బిజెపి నాయకులు కె.వి రామకృష్ణ, సిపిఎం నాయకులు కోటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, టిడిపి నాయకులు షేక్ గౌస్ బాషా, వైసిపి నాయకులు మాల్యాద్రి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

అద్దంకి : ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమం సంతమాగులూరు మండలంలోని మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో కలెక్టర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. మండలంలోని ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు మా సమస్యలు పరిష్కరించాలని అర్జీల ద్వారా విన్నవించారు. తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మరికొన్నింటిని పరిశీలన, విచారించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జగనన్నకు చెబుదాం పోర్టల్ లో వచ్చిన అర్జీలకు అధిక ప్రాధాన్యతనివ్వాలని కలెక్టర్ తెలిపారు. గడువులోగా పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. నిన్నటి వరకు జెకెసి పోర్టల్‌లో 378 దరఖాస్తులు రాగా మిగతా 2లో ...

కొండపి అభివృద్ధికి నిధులు ఇవ్వండి

- సీఎంను కోరిన మంత్రి సురేష్
- **82.90** కోట్ల ప్రతిపాదనలను సీఎంకు అందజేసిన మంత్రి సురేష్

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : కొండపి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఆదిమూలపు సురేష్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కోరారు. బుధవారం సచివాలయంలో రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రి సురేష్ కొండపి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను సీఎంకు అందజేశారు. ప్రజల వినతి మేరకు ప్రాధాన్యత ఉన్న ఐదు పనులకు సంబంధించి 82 కోట్ల 90 లక్షల రూపాయలు నిధులు కావాలని కోరారు. టంగుటూరు మండలం అనంతవరం నుంచి తేతుపురం రోడ్డు కం బ్రిడ్జి కోసం 2.4 కోట్లు, సింగరాయకొండ పట్టణంలోని ఎన్.హెచ్.5 రోడ్డు విస్తరణ, అభివృద్ధి కోసం 4కోట్లు, వయా కొండపి ఒంగోలు సంద్యాల రోడ్డు పనులకు 50 కోట్లు, కొండపి మండలం కే. ఉప్పలపాడు నుంచి జరుగుమల్లి మండలం ఎం. నిడమనూరు కనెక్టివిటీ రోడ్డు కోసం 1కోటి 50 లక్షలు, మర్రిపూడి మండలం చిలకూరు వద్ద రోడ్డు కం చెక్ డ్యామ్ నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఈ పనులకు అవసరమైన నిధుల మంజూరు కోసం సీఎం సానుకూలంగా స్పందించినట్లు మంత్రి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఓటర్ల నమోదు

(మొదటిపేజీ తరువాయి)

కేవలం రెండు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. 15 అర్జీలు పునరావృతం అయ్యాయన్నారు. పంచాయతీశాఖలో 7 అర్జీలు ఉండడంపై ఆయన ఆరా తీశారు. మిగిలినవి ఆయా శాఖల్లో పెండింగ్‌లో ఉండడం ఏమిటని ప్రశ్నించారు. ఫిర్యాదులు రాగానే క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు మేలు జరిగేలా పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పి.వెంకటరమణ, అద్దంకి వైసిపి ఇన్చార్జి హనిమిరెడ్డి, చీరాల ఆర్డీవో పి.సరోజినీ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టడానికి వైసీపీ కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

ఏమాత్రం సరైనది కాదు వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హిందూ మతాన్ని అడ్డం పెట్టుకొని అధికారంలోకి రావడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. లౌకిక రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్నాడని మండిపడ్డారు. ప్రధానమంత్రి వ్యవహార శైలి ఇలాగే ఉంటే తిరిగి 2024లో దేశంలో అధికారంలోకి వస్తే ఈ దేశం నియంత పాలన కిందికి వెళుతుందన్నారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజలను కాపాడుకోవాలంటే నరేంద్ర మోడీని ఓడించాలని అన్నారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవుండ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు టిసిఎచ్ చెన్నయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, పుల్లలచెరువు మండల కార్యదర్శి జి గురునాథం, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, విశ్వరూప చారి, సాంబయ్య, నక్కా తిరుపతయ్య పాల్గొన్నారు.

డిమాండ్ల అమలు కోసం నిరవధిక సమ్మె

(మొదటిపేజీ తరువాయి)

క్రమబద్ధీకరణకు ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వారి ద్వారా సెర్ప్, పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ పరిధిలో శాంక్షన్ పోస్టులుగా గుర్తిస్తూ ఇచ్చిన ఆదేశాలు సర్క్యులర్ మెమో ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు అమలు చేస్తున్న గ్రాట్యుటీ 16 లక్షలు అమలు చేయాలన్నారు.న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేంత వరకు సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. జే.ఏ.సి నాయకులు శ్రీనివాస్, తూమాటి రాజారావు, చాట్ల సాల్మన్, కాకి రవికుమార్, వెంకట స్వామి, వందనం తదితరులు పాల్గొన్నారు.

గుడ్ న్యూస్ వస్తుంది..అప్పటి వరకు ఆగండి

- నా కార్యకర్తలను ఇబ్బంది పెడితే సహించను
- ఎమ్మెల్యేగా నాకు అధికారాలున్నాయి
- అధికారులు గ్రహించాలి
- నా అనుచరుల బిల్లులు కూడా పెండింగులో ఉంచుతారా?
- అనుచరులతో మద్దిశెట్టి సమావేశం

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : నేను ఎమ్మెల్యేను. నాకు కొన్ని అధికారులు ఉంటాయి. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి నుంచి గుడ్ న్యూస్ వస్తుందని ఆశిస్తున్నా. అప్పటి వరకు ఆగండి. ఆ తరువాత ఏమిటనేది చెప్తా. అప్పటి వరకు నా కార్యకర్తల జోలికి ఎవరు వచ్చినా సహించను. బెదిరించినా బలంగా ఢీకొంటా అంటూ దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పేర్కొన్నారు. దర్శి వైసీపీ సమన్వయకర్తగా దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పేరును ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ నుంచి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని వైసీపీ బరిలో దించనుంది. దీంతో బూచేపల్లి నియోజక వర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇన్ని పరిణామాలు జరుగుతున్నా మౌనంగా ఉన్న ప్రస్తుత ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ బుధవారం దర్శిలో తన అనుచరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన రాకను పురస్కరించుకొని ఆయన అభిమానులు భారీ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అనుచరులను ఉద్దేశించి మద్దిశెట్టి పలు వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో తన అనుచరులను కొంతమంది బెదిరిస్తున్నారని రావాల్సిన బిల్లులను రాకుండా అడ్డుకుంటున్నారని, ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. నేను ఎమ్మెల్యేను ఎన్నికలు జరిగి కొత్త ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేంతవరకు నాకు కొన్ని అధికారాలు ఉంటాయి. అధికారులు మీరు ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే సహించేది లేదంటూ అధికారులపై విరుచుకుపడ్డారు. కొంతమంది నేతలు ద్వాక్రా మహిళలను, ఆ సమావేశాలకు, ఈ సమావేశాలకు రావాలంటూ బెదిరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నుంచి త్వరలోనే నాకు గుడ్ న్యూస్ వస్తుంది. అప్పటి వరకు ఎదురు చూడండి ఆ తరువాత ఏం చేయాలో నిర్ణయించుకుందాం. ఈలోగా తన అనుచరులపై ఎవరైనా పెత్తనం చేయాలని చూస్తే సహించేది లేదంటూ దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పరోక్షంగా బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని హెచ్చరించారు. గత కొంతకాలంగా నియోజకవర్గానికి మద్దిశెట్టి దూరంగా ఉన్నారు. ఇటీవల కాలంలో వైసీపీ అధిష్ఠానం మద్దిశెట్టిని కాదని బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించింది. దీంతో దర్శి నియోజకవర్గంలో వైసీపీ రెండు గ్రూపులుగా విడిపోయింది. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి రోజురోజుకు నియోజకవర్గంలో స్పీడు పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం మద్దిశెట్టి దర్శిలో తన అనుచరులతో భారీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

4న ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - బాపట్ల : ఫిబ్రవరి 4వ తేదీన బాపట్లలో వేగేశన ఫౌండేషన్, రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేగేశన ఫౌండేషన్, రమేష్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత మెగా మెడికల్ క్యాంపు గోడ ప్రతులను నరేంద్ర వర్మ రమేష్ హాస్పిటల్ సిబ్బంది ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డాక్టర్ రాయపాటి మమత మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రముఖ గుండె వైద్య నిపుణులు ఎల్.రామారావు ,నరముల వెన్నెముక శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ అరుణ్ కుమార్,స్త్రీల,ప్రసూతి (గైనకాలజిస్ట్) వైద్య నిపుణులు డాక్టర్ భాను తేజ, ఊపిరితిత్తులు శ్వాసకోశ వైద్య నిపుణులు డాక్టర్ బాల భాస్కర్‌రావు, బిపి, షుగర్ జనరల్ వైద్యనిపుణులు డాక్టర్ సుభ, గ్యాస్ లివర్ సమస్యల వైద్యనిపుణులు డాక్టర్ లోకేష్, వైరస్ వ్యాధులకు సంబంధించిన వైద్య నిపుణులు డాక్టర్ నీరేన్ పాల్గొని ఉచిత వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. వైద్య శిబిరంలో షుగర్ , బిపి పరీక్షలతో పాటు గుండె ఊపిరితిత్తులకు సంబంధించిన ఈసీజీ, పి ఎఫ్ టి మొదలగు పరీక్షలు ఉచితంగా చేస్తారన్నారు. వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ వేగేశన ఫౌండేషన్ ద్వారా పలు సేవ కార్యక్రమాలు నియోజకవర్గ వ్యాప్తంగి నిర్వహిస్తున్నామన్నారు. వేగేశన ఫౌండేషన్ రమేష్ హాస్పిటల్ వారి సౌజన్యంతో జరుగుతున్న ఉచిత మెడికల్ క్యాంపు ప్రజలకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. అవసరమైన వారికి ఉచితంగా టెస్ట్లలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో 7 గురు ప్రముఖ వైద్య నిపుణులు వస్తున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని ప్రజలు అందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ డాక్టర్ యలవర్తి కార్తీక్, రమేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు ఎంపీగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి...?

(మొదటిపేజీ తరువాయి)

దిగనున్నారు. దీంతో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థిగా వైసీపీ అధిష్ఠానం రంగంలోకి దించింది. ఇదే విషయాన్ని జిల్లాకు చెందిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలకు అధిష్ఠానం తేల్చి చెప్పినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో బాలినేని కూడా నిన్న మొన్నటి వరకు మాగుంట పేరును ఎంపీ అభ్యర్థిగా బలంగా వినిపించినప్పటికీ బుధవారం అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని ప్రకటించారు. దీంతో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఎంపీ అభ్యర్థిగా లైన్ క్లియర్ అయ్యింది. మరోసారి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని ఎంపీ అభ్యర్థిగా బరిలో వైసీపీ దించనుంది. చెవిరెడ్డితో అందరూ కలిసిమెలిసి పనిచేసుకొని అభ్యర్థి విజయానికి కృషి చేయాలని జిల్లా పరిశీలకులు విజయసాయిరెడ్డి ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తేల్చి చెప్పినట్లు సమాచారం. దీంతో బాలినేని అలకవీడి చెవిరెడ్డితో కలిసి పనిచేసేందుకు సిద్ధమయ్యారు.

ఎవరైతే నాకేంటి

(మొదటిపేజీ తరువాయి)

భావిస్తున్నాను. పార్టీ అధిష్ఠానం ఎంపీ అభ్యర్థిగా ఎవరిని నిర్ణయించినా నాకు అనవసరం. నా పని నేను చేసుకొని ముందుకెళ్తా. ఒంగోలులో 25 వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేయాలన్నదే నా ఆశ. దానికోసం కృషి చేశా. పట్టాలు పంపిణీ చేస్తానని తెలిపారు. నేను సీఎం జగన్మోహన్‌రెడ్డి పిలిచినా వెళ్లలేదని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. సీఎం పిలిస్తే నేను ఎందుకు వెళ్లనని ప్రశ్నించారు. అంతేకాకుండా నేను పార్టీ మారుతున్నట్లు కొంతమంది ప్రచారం చేస్తున్నారు. ఆ ప్రచారం అవాస్తవం. నేను వైసీపీలోనే ఉంటాను. వైసీపీలోనే పోటీ చేస్తా. నేను ఇక్కడే గెలుస్తానని బాలినేని స్పష్టం చేశారు. నేను ఒంగోలు ప్రజల కోసం కష్టపడుతున్నా. వారికిచ్చిన మాటకోసం కృషి చేస్తున్నా. ఎంపీ అభ్యర్థిగా ఎవరొచ్చినా నాకు అభ్యంతరం లేదు. నా పని నేను చేసుకుంటానని బాలినేని తెలిపారు. ఒంగోలు ఎంపీ అభ్యర్థి విషయంలో మాగుంట కోసం బాలినేని గత కొంతకాలంగా అధిష్ఠానంపై ఒత్తిడి తెస్తున్న బాలినేని మాగుంట కాదని ఒంగోలు ఎంపీ అభ్యర్థి చిత్తూరు జిల్లాకు చెందిన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరును తెరమీదకు తీసుకొచ్చింది. దీనిని బాలినేని తీవ్రంగానే వ్యతిరేకించారు. అంతేకాకుండా హైదరాబాదులో బాలినేనిని చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కలిసి అధిష్ఠానం ఎంపీగా నన్ను పోటీ చేయమంటుంది. మీరు సహకరించాలని గతంలో బాలినేనిని కోరారు. అప్పుడే నేను మాగుంట కోసం ప్రయత్నిస్తున్నా. మాగుంట అయితే బాగుంటుంది ఎంపీగా. ఈ విషయాన్ని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లా. మీరు రావడం, కలవడం ఏమాత్రం సమంజసం కాదని గతంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి బాలినేని తేల్చి చెప్పిన విషయం విదితమే. మాగుంట కోసం చివరి వరకు అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చారు. అయితే మాగుంటకు టిక్కెట్టు ఇచ్చేందుకు వైసీపీ నిరాకరించింది. మాగుంట పేరు వినేందుకు కూడా జగన్మోహన్‌రెడ్డి సిద్ధంగా లేదు. దీంతో బాలినేని కొంత అసంతృప్తికి లోనైన విషయం విదితమే. గత రెండు రోజుల నుంచి ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు దాదాపు ఖరారు చేసింది. ఇదే మీడియాలో రావడం, విజయసాయిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి కూడా ధృవీకరించడంతో మాగుంట శ్రీనివాసరెడ్డికి ఎంపీ టిక్కెట్టు రాదన్న విషయం తేలిపోవడంతో బుధవారం బాలినేని మీడియాతో మాట్లాడారు. అధిష్ఠానం ఎవరికి టిక్కెట్టు ఇచ్చినా నాకు అభ్యంతరం లేదన్నారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. ఒంగోలు ప్రజల కోసం నేను పనిచేస్తున్నానని, 25 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం నా లక్ష్యమని మీడియా ముందు ప్రకటించి వెళ్లిపోయారు.

గౌరవ వేతన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రానున్న డీఎస్సీ నియామకాల్లో ఉపాధ్యాయులను రెండు సంవత్సరాలు గౌరవ వేతనంపై నియమించడం పాత అప్రెంటిస్ విధానాన్ని పునరుద్ధరిస్తున్నట్లుగా తెలుస్తోందని దీనిని ఏపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని, డీఎస్సీ నియామకాలన్నీ రెగ్యులర్ గానే చేపట్టాలని ఏపీటీఎఫ్ సియస్ పురం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తోట శ్రీనివాసులు, జేఎస్ ఆనందబాబు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 50వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కేంద్ర ప్రభుత్వ నివేదిక తెలియజేస్తుండగా కేవలం 6100 కు మాత్రమే ప్రకటించడం సరికాదన్నారు. ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో ఈసీలకు ఘన సన్మానం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కొనకనమిట్ల మండల ఎంపీడీవో గా పని చేస్తూ గుంటూరు జిల్లాకు బదిలైన ఏ శ్రీనివాసమూర్తి ఎన్ఆర్ఈజీఎస్‌లో ఈసీగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై పుల్లల చెరువు మండల ఏపీవోగా బదిలైన కే శ్రీనివాసులురెడ్డిలను స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎన్ఆర్ ఈజీఎస్ ఏపీవో బుల్లెన్నారావు ఆధ్వర్యంలో టెక్నికల్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏ పిఓ మాట్లాడుతూఎంపీడీవో ఈసీ శ్రీనివాసులురెడ్డిల సేవలు అభినందనీయమన్నారు. శ్రీనివాసులురెడ్డికి అవార్డు రావడం ఎంతో శుభపరిమాణం అన్నారు. ఎంపీడీవో శ్రీనివాసు మూర్తిని ఈసీ కే శ్రీనివాసులు రెడ్డిలను శాలు వాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎయిడెడ్ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు: జిల్లాలో ఎయిడెడ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యా శాఖ ఎడి ఉదయభాస్కర్‌ను ఏపీ టీచర్స్ గిల్డ్ నాయకులు బుధవారం కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఎయిడెడ్ ఉపాధ్యాయుల ఫైల్ ను ఏజి ఆఫీసుకు త్వరగా పంపాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయుల పే ఫిక్సేషన్ బాధ్యతను జీవో నెంబర్ 155 ప్రకారం మండల విద్యాశాఖ అధికారులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో ఎపిటిజి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్‌రెడ్డి,ఆర్థిక కార్యదర్శి కె రమేష్ తదితరులు ఉన్నారు.

భువనేశ్వరిని కలసిన టీడీపీ, జనసేన నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు: ఈరోజు ఉమ్మడి ప్రకాశంలో నిజం గెలవాలి కార్యక్రమం లో భాగంగా నారా భువనేశ్వరి ఒంగోలు వచ్చిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కుటుంబ సమేతంగా కలిసిన టీడీపీ , జనసేన పార్టీల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ శాసనసభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు,టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, దర్శి నియోజక వర్గం నాయకులు, శ్రీ హర్షిణీ విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ కలిశారు.

ఆనంద ఆశ్రమంలో బోరు బావి

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక ఆనంద ఆశ్రమంలో బోరు బావి అడుగంటి నీరు అందక భక్తులు, గోశాలలో గోవులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు జిల్లా పరిషత్ ఛైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి దృష్టికి తీసుకెళ్ళినట్లు ధర్మకర్త భైరవానంద స్వామి తెలిపారు. స్పందించిన వారు వెంటనే బోరు వాహనాలను బుధవారం పంపించి బావి త్రవ్వించారు. అడిగిన వెంటనే సాయం అందించిన బూచేపల్లి వారి కుటుంబానికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆశీస్సులు ఉంటాయని భైరవానంద స్వామి తెలిపారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్ణారెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి బోరు బావి పనులను చేయించారు.

సంక్షేమ పథకాల రథసారథి సీఎం జగనన్న

- వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు
- బూచేపల్లి కుటుంబాన్ని స్వాగతం పలికిన ప్రజలు

విశాలాంధ్ర-తాళ్లూరు : సంక్షేమ పథకాల రథసారథి బడుగు బలహీన వర్గాల నిరుపేదల ఆశా జ్యోతి ఆరోగ్యశ్రీ ప్రాణప్రదాత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అని దర్శి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాలు కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకా యమ్మ, దర్శి అసెంబ్లీ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి లను ప్రజలు పూలు చల్లుతూ అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు యభై శాతం రిజర్వేషన్లు కల్పించి మహిళా పదవులకు ప్రాధాన్యతనిచ్చిన సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెంకాయమ్మ అన్నారు. డాక్టర్ శివప్రసాద్ రెడ్డిని గెలిపించి ఆశీర్వదించాలని ఆమె అన్నారు. 50 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో స్త్రీల కొరకు ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాన్ని అమలుపరుస్తూ ప్రతి పథకాన్ని ప్రజలకు చేరువ చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ప్రజలు బ్రహ్మరథం పట్టి 175 సీట్లు గెలిపించాలని శివప్రసాద్ రెడ్డి కో రారు. ఈ సందర్భంగా ఆరు కోట్ల ఆరు లక్షల రూపాయల ఆసరా చెక్కు ను పంపిణీ చేశారు. అనంతరం సీఎం జగన్ మోహన్ రెడ్డి చిత్రప టానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో కే యుగ కీర్తి, ఎంఈఓ జి సుబ్బయ్య, ఏపిఎం దేవరాజ్, మాజీ ఎంపీపీలు పి మధుసూదన రెడ్డి, కోటా రామిరెడ్డి, జి మోషే, రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి ఐ వి సుబ్బారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్ తూము వెంకట సుబ్బారెడ్డి, జెకెసి కన్వీనర్ యాడిక శ్రీనివాస్ రెడ్డి, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, బికె పాడు వైస్ సర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

'అమ్మ తలపులో' పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర-ఒంగోలు: ప్రముఖ కవి, సరస్వతీపుత్ర డాక్టర్ భూసురుపల్లి వెంకటేశ్వర్లు రచించిన" అమ్మతలపులో "పుస్తకావిష్కరణ నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో ఈరోజు బుధవారం నరసం కార్యాలయంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ చేతులు మీదుగా పుస్తకాన్ని ఆవిష్కరణ చేసి ఆమె మాట్లాడుతూ అమ్మ ఆది అంతం లేని గొప్ప ప్రేమ కావ్యమని, అనంతకోటి బ్రహ్మాండాలు అంతమైనా అంతంకాని ఓ సజీవశక్తి అని కొనియాడారు. అలాంటి అమ్మబహుముఖ రూపాలను తన కవితల్లో అంతర్లీనంగా బహు చక్కగా వర్ణించారు భూసురపల్లి అని తెలిపారు. ఈ సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న కళా మిత్రమండలి అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు మాట్లాడుతూ అన్న భూసురపల్లి వెంకటేశ్వర్లు గతంలో రాసిన పన్నెండు పుస్తకాల కంటే కూడా ఈ పదో మూడో పుస్తకం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రాశారని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్టు సాహితీ మూర్తి మాగంటిశ్రీనివాస్ మూర్తి (మా మూర్తి) రచయిత డాక్టర్ భూసురుపల్లివెంకటేశ్వర్లు నరసం కోశాధికారి బీరం అరుణ ,భూసురపల్లి విజయ లక్ష్మి, పొన్నాడ ప్రదీప్తి తదితరులు పాల్గొన్నారు. అమ్మ తలపులో పుస్తకం ఒక్క తన మాతృమూర్తి గురించి రాసిందే కాదని అమ్మ అనంత మైన విశ్వ శ్రామిక శక్తి అని అందుకే అమ్మలందరికీఈ పుస్తకం అంకితం చేస్తున్నాను అని భూసురుపల్లి అన్నారు. రచయితను స్వీకర్తను సన్మానించడం జరిగింది.

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక ఎన్ ఆర్ అండ్ పీ ఎం హైస్కూల్ ఆవరణలో అండర్ 17, 19 నేషనల్ ఛాంపియన్ షిప్ షూటింగ్ బాల్ క్రీడాపోటీలను ఎమ్మెల్యే కరణం బలరామ కృష్ణమూర్తి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర, మానసిక దారుఢ్యాలను పెంచుతాయన్నారు. చీరాలలో నేషనల్ ఛాంపియన్ షిప్ క్రీడాపోటీలు నిర్వహించడం సంతోషకరమైన విషయమన్నారు. ఆనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి క్రీడా కారులను పరిచయం చేసుకున్నారు. షూటింగ్ బాల్ క్రీడలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముని సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మల్లెల లలిత రాజశేఖర్, చీమకుర్తి బాలకృష్ణ, చిలుకోటి శ్రీనివాసరావు,జిల్లా షూటింగ్ బాల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇస్తర్ల బాబురావు, డీఈ యేసయ్య, ఐ సుభాషిణి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ బీమా నగదు పంపిణీ

విశాలాంధ్ర-దొనకొండ: మండలంలోని తెల్లబాడు గ్రామంలో రేపూడి యోబు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గ్రామ సర్పంచ్ యామిని బాలిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వం అందించిన వైఎస్ఆర్ బీమా నుండి రూ.10 వేల నగదును మృతుని భార్య నాగమణికి అందజేశారు. వైసీపీ నాయకులు యామిని శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

Before the Hon'ble AP Endowments Tribunal :: Amaravathi at Pedakakani(Vil & Md), Guntur Dist.

O.A.No: 412 / 2018

Between:
Sri Tirumala Tirupathi Devasthnams, Tirupathi, Chittoor Dist., Rep. by it's Executive officer **- Petitioner**

And

1) Doolipalla Akkamma (died)
2) Dhulipalla Harish **- Respondents**

To,

R-2: Dhulipalla Harish, S/o. Guravaiah and Grand son of late Akkamma, R/o.Door No:1-157B, Damavaripalem Village, Addanki Mandal, Prakasam Dist., Presently Bapatla Dist.

పై నెంబరు O.Aలో రెస్పాండెంటు అయిన మీకు పై కోర్ట్/ ట్రిబ్యునల్ వారినుండి నోటీసులు పంపినను మీకు ముట్టనందున మీ నోటీసును ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ట్రిబ్యునల్ వారు **ది:12-02-2024**కి వాయిదా వేసినారు. కావున వాయిదా రోజున **ఉ. గం. 10:30 ని.లకు** పై ట్రిబ్యునల్ వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(ఏ.పి.ఎండోమెంట్స్ ట్రిబ్యునల్, అమరావతి వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:12-02-2024

Gunturu Seshu Mohan,
Advocate for Petitioner,
2/10 Brodipet, Guntur,
Cell:91775 66566

నారా భువనేశ్వరిని కలిసిన మహిళలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : జాతీయ టిడిపి పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును ఇటీవలన రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టు చేయటం వలన కొందరు టిడిపి కార్యకర్తలు తట్టుకోలేక మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు విచ్చేసియున్న నారా భువనేశ్వరి బుధవారం దర్శి నుండి ఒంగోలుకు బయలుదేరివెళుతూ సంతనూతలపాడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద పెద్ద ఎత్తున టిడిపి మహిళ నాయకురాళ్ల ఆధ్వర్యంలో టిడిపి మహిళలు అభిమానులు నాయకులు పాల్గొనడంతో నారా భువనేశ్వరి తన కాన్వాయిని ఆపి అందరిని కలిసికొద్ది నిమిషాల పాటు మహిళలతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు మన్నం రంగనాయకమ్మ నార్ని మాధవి కొత్తపల్లి పద్మ ఝాన్సీ లత టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ రంప తోటి అంకారావు ముప్పరాజు శ్రీనివాసరావు ఆళ్ల రాము రావులపల్లి సురేష్ చిట్టిం శెట్టి శ్రీనివాసరావు శ్రీరామ్ మూర్తి బి రమణ సుబ్బారావు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండల కేంద్రమైన పెద్దారవీడులో బుధవారం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రాజ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పీడీ శీనారెడ్డి ఏపీడి నిర్మలదేవి విజిలెన్స్ అధికారి సమక్షంలో ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం భాగంగా 19 పంచాయతీ పరిధిలో ఉన్నటువంటి 11825 జాబ్ కార్డులు ఉండగా 2022- 23 ఆర్థిక సంవత్సరంలో 12 కోట్ల 26 లక్షల 78 వేల రూపాయలు ఖర్చు చేసినట్లు.6.63,716 పని దినాలు కల్పించినట్లు సామాజిక తనిఖీ బృందం ప్రజా వేదికల వెల్లడించరు. ఈ నేపథ్యంలో 19 పంచాయతీలో పరిధిలోని ప్రజా వేదికలో ఎస్ఆర్పి నాగార్జున వెల్లడించిన వివరాల ప్రకారం అధిక సంఖ్యలో మస్టర్ లలో పేమెంట్ చేయటం భారీగా అవినీతి జరిగిందని దీంతో 50 లక్షల వరకు అవినీతి అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ బృందం వెల్లడించారు. 30 లక్షల వరకు రికవరీ వ్రాశారు. కొన్ని పంచాయతీలలో మాస్టర్లలో సంతకాలు లేకుండా పేమెంట్ చేశారని కొన్ని కొన్ని పంచాయతీలలో ఇతర జిల్లాలలో ఉన్నటువంటి వారికి మస్టర్లు వేసి పేమెంట్ చేశారని వెల్లడించారు. కొన్ని పంచాయతీలలో పని ఆనవాలు లేకుండా వారికి మస్టర్ పేమెంట్ చేశారని. కూలీలు చేసినటువంటి పనులలో భారీగా కొలతలు తేడాలు వచ్చాయని సామాజిక తనిఖీ బృందం వెల్లడించారు. అనంతరం పంచాయతీల వారీగా పంచాయతీలలో చేసినటువంటి పని వివరాలు సామాజిక తనిఖీలు ప్రజా వేదికలో వివరించారు. జిల్లా పీడీ శీనా రెడ్డి మాట్లాడుతూ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు అక్రమాలకు పాల్పడిన వారిపై ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

కార్యకర్తలే టీడీపీకి కొండంత అండ

'నిజం గెలవాలి' పర్యటనలో నారా భువనేశ్వరి దేవి

విశాలాంధ్ర-తాళ్లూరు : కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి కొండంత అండ అని వారిని ఆదుకోవడమే పార్టీ లక్ష్యమని మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి దేవి అన్నారు. నిజం గెలవాలి- నిజం నిలవాలి కార్యక్రమంలో భాగంగా ఆమె మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో బుధవారం పర్యటించారు. నారా చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండె పోటుతో మృతి చెందిన గ్రామానికి చెందిన జంపాల నరసింహారావు కుటుంబాన్ని పరామర్శించారు. జంపాల నరసింహా రావు భార్య ప్రసన్న లక్ష్మీ ఆదుకునే వారు లేక పోవడంతో తేజ వయో వృద్ధాశ్రమంలో నివాసం ఉంటున్నారు. ఈ సమాచారం తెలుసుకొని నారా భువనేశ్వరి దేవి తీవ్ర ఆవేదన చెందారు. అనంతరం నరసింహారావు చిత్రపటం వద్ద ఘనంగా నివాళులర్పించి ప్రసన్న లక్ష్మికి పార్టీ అండగా ఉంటుందని తెలుపుతూ ఆమె బాగోగుల కొరకు మూడు లక్షల రూపాయల చెక్కును అందించి అక్కున చేర్చుకున్నారు. ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, దర్శి మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, హర్షిని విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, దర్శి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, జనసేన నాయకులు వెంకట్, మండల తెలుగుదేశం అధ్యక్షులు బొమ్మిరెడ్డి ఓబులరెడ్డి, మానం రమేష్ బాబు, కొండారెడ్డి, బడే,సుబ్బయ్య, గిరి,రమేష్ పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు తీర్పు జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : అధికార గర్వంతో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చంద్రబాబు నాయుడుపై పెట్టిన అక్రమ కేసులు సుప్రీంకోర్టు కొట్టివేయటం చంప పెట్టు అని బాపట్ల పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంప తోటిఅంకారావు పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బుధవారం మద్దినేని హరిబాబు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. అంకారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తన రాజకీయ లబ్ధికోసం జాతీయ టిడిపిఅధ్యక్షులు చంద్రబాబు నాయుడుపై అనేక అక్రమ కేసులు బనాయించి జైల్లో వేయించి ఇబ్బందులకు గురని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ముందస్తు బెయిలును రద్దు చేయాలని ప్రభుత్వం వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు కొట్టి వేయడం కడిగిన మత్యముల వారి నిజాయితీకినిదర్శనం అన్నారు. ప్రతిపక్ష నాయకుల మీద అనేక తప్పుడు కేసులు పెడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం దుర్మార్గపు చర్య అని అన్నారు. ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టిన ఏమి చేసినా సరే రాష్ట్ర ప్రజలు చంద్రబాబు వెంట ఉన్నారు తొందరలోనేప్రజలు జగన్మోహన్ రెడ్డికితగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముప్పరాజు శ్రీనివాసరావు ఆళ్ల రాము చిట్టంశెట్టి శ్రీనివాసరావు రావులపల్లి సురేష్ బొద్దు శంకర్ రాయల సుబ్బారావు సాదినేని శ్రీరామ మూర్తి మండవ రంగనాయకమ్మ నార్నే మాధవి కొత్తపల్లి పద్మ ఝాన్సీ లతా మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి వలంటీర్ల సహకారం అవసరం

విశాలాంధ్ర-తాళ్లూరు : గ్రామ సమస్యల పరిష్కారానికి గ్రామ వాలంటీర్ల సహకారం అవసరమని జిల్లా పరిషత్ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో బుధవారం గ్రామ వాలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జడ్పీ చైర్ పర్సన్ వెంకాయమ్మ, దర్శి అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సమన్వయ కర్త మాజీ శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామ సమస్యల పరిష్కారం కొరకే 50 కుటుంబాలకు ఒక గ్రామ వాలంటీర్ను ఏర్పాటు చేసి ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి వినూత్న విధానాన్ని పాటించిందని ఈ విధానం వల్ల సమస్యలు త్వరితగతిన పరిష్కారం అవుతాయని ప్రభుత్వానికి గ్రామ వాలంటీర్లు అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. వాలంటీర్లు, మండల వైసిపి నేతలు, ప్రజా ప్రతినిధులు కలసి జడ్పీ చైర్పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఆయన సతీమణి నందినిలకు శాలువా కప్పి గజమాలతో ఘనంగా సన్మానించారు. మండల ఉపాధ్యక్షులు ఐ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు పి మధుసూదన రెడ్డి, కోట రామిరెడ్డి, జి మోషే, తాళ్లూరు సర్పంచ్ మేకల చార్లెస్ సర్జన్, మల్కాపురం సర్పంచ్ పలి, పులి ప్రసాద్‌రెడ్డి, వైసీపీ నాయకులు విష్ణు, మాజీ జెడ్పిటిసిలోకి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, ఐవి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

13 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని రామ గోపాలపురం, పందువ, మోటుపల్లి, నాగులవరం గ్రామాలలో 13 నాయి బ్రాహ్మణ కుటుంబాలు బుధవారం కనిగిరి తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ నందు చేరారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందిందని ప్రజలు వైయస్సార్ ప్రభుత్వంపై అసంతృప్తితో భారీగా వైఎస్ఆర్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, కొండు విజయ భాస్కర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినిగ కాశయ్య, మండల అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి,కిసరి రమణారెడ్డి, చందా బాలకాశిరెడ్డి, వెన్న రమణారెడ్డి, బొబ్బ భూపాల్ పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్లతో దద్దాల సమావేశం

విశాలాంధ్ర-కనిగిరి : మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఛాంబర్ లో బుధవారం కౌన్సిలర్లతో వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ యాదవ్ సమావేశమయ్యారు. దద్దాల నారాయణను కౌన్సిలర్లకు అబ్దుల్ గఫార్ పరిచయం చేశారు. వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ వైసీపీ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ సహకరించి కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం వైస్ చైర్మన్ పులి శాంతి, మాణిక్యరావు, కౌన్సిలర్స్ తమ్మినేని సుజాత, షేక్ జాస్మిన్, దేవకి సత్యవతి,మాధవి, పసుపులేటి దీప, దేవరాజ్, దేవకి రాజీవ్, శ్రీరామ్ సతీష్, రిజ్వాన కాలక్, చింతం శీను, గూడూరు అబ్రహం లింకన్, ఖాజా, పెన్న ఏడుకొండలు, పులి శ్రీనివాసులు, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వైఎం ప్రసాద్ రెడ్డి, జెడ్పిటిసిల సంఘం జిల్లా అధ్యక్షులు గుంటక తిరుపతిరెడ్డి, విజిలెన్స్ కమిటీ సభ్యులు కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి, వైసీపీ నాయకులు కటికల వెంకటరత్నం మూలే గోపాల్ రెడ్డి, గొట్టిళ్ళ శ్రీను, గోవర్ధన్ రెడ్డి, హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులు రెడ్డి, గురు ప్రసాద్ పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకే 'ఆడుదాం ఆంధ్ర'

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : గ్రామ స్థాయిలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించారని ఎంపిడివో శేషమాంబ అన్నారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీల్లోనీ ఖోఖో ఆటల పోటీలలో మండలంలోని ఖాజీపాలెంకు చెందిన జట్టు నియోజకవర్గస్థాయిలో ఘన విజయం సాధించి బహుమతులు, మెడల్స్, షీల్డ్స్, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విజయం సాధించిన క్రీడాకారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్ర ఆటల పోటీలు ఎంతగానో దోహద పడతాయని చెప్పారు. క్రీడలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని, తద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోపిట్టలవాని పాలెం ఎంపీడీవో శేషమాంబ, ఖాజీ పాలెం గ్రామ సర్పంచ్ కుంట అనూష ప్రసన్నరాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్ష చూపరాదు

విశాలాంధ్ర - పర్చూరు : బాలికలపై లింగ వివక్ష చూపరాదని సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి తెలిపారు. మండలంలోని నాగులపాలెంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో బుధవారం మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయమూర్తి ప్రశాంతి మాట్లాడుతూ ఆడ మగ అనే తేడా లేకుండా సమాజంలో చూడాలని, వీధి బాలలను గుర్తించి వారిని విద్యాభివృద్ధి దిశగా కృషి చేయాలని తెలిపారు. వారిని వారి తల్లిదండ్రులకు బంధువులకు చేరే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ విశ్వ రాణి, అధ్యాపకులు అరుణ, స్వర్ణలత, న్యాయవాది శ్రీ రమణి, విద్యార్థులు పాల్గొన్నారు.

జనవరి పండుగలో మాజీమంత్రి ఆనంద్‌బాబు

విశాలాంధ్ర - వేమూరు : క్రైస్తవ సోదరులు అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకునే వేడుకల్లో జనవరి పండుగ ఒక్కటని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. వేమూరు లూథరన్ సంఘం, అంబేద్కర్ నగర్లోని సాల్వేషన్ ఆర్మీ చర్చ్ జనవరి పండగ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘస్థులకు జనవరి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి చర్చిలో ఆశీర్వచనాలు తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆనంద్ బాబును ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయ్ బాబు, జనసేన సమన్వయకర్త ఊసా రాజేష్, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రానున్న ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ విజయానికి కృషి చేయాలని చీరాల నియోజక వర్గ తెదేపా ఇంఛార్జి ఎం ఎం కొండయ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు ప్రొఫెషనల్ విభాగానికి నియామకం కాబడిన నాయకులు కొండయ్యను కలిసి కృతజ్ఞతలు తెలిపి బొకే అందచేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి, అందరం సమిష్టిగా పని చేసి పార్టీ విజయానికి కృషి చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో దేవన శివ సాంబమూర్తి, గుంటి నాగ మల్లేశ్వరరావు, గుజ్జారి లోకేశ్వరరావు, కట్టెం వంశీకృష్ణ, ధోని కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

- మాజీ మంత్రితో భేటీ

చీరాలలో మాజీమంత్రి జాగర్లమూడి లక్ష్మీ పద్మావతిని తెదేపా నాయకులు కలిసి బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కర పత్రంను అందించారు.కొంతసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో తెదేపా పరిశీలకులు నాతాని ఉమామహేశ్వరరావు, షేక్ యాసిన్, గుర్రంటి చంద్రమౌళి, కూరపాటి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చీరాల : షుగర్ ఉన్నవారు తప్పనిసరిగా ఆహార నియమాలు పాటిస్తూ, వ్యాయామం చెయ్యాలని, సంవత్సరానికి ఒకసారి గుండె, కళ్ళు, కిడ్నీ పరీక్షలు చేయించు కుంటూ క్రమం తప్పకుండా మందులు వాడాలని షుగర్ స్పెషలిస్ట్ డాక్టర్ జి నవీన్ కుమార్ అన్నారు.రోటరీ క్లబ్ క్షీరపురి సహకారంతో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ లో షుగర్,గుండె రెటీనా సమస్యలపై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ప్రముఖ గుండె స్పెషలిస్ట్ డాక్టర్ కొసరాజు కమలాకర్,షుగర్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ నవీన్ కుమార్,సీనియర్ ఆత్మలిక్ ఆఫీసర్ తాడివలస కుమార్ పాల్గొని 86 మంది రోగులకు వైద్యాన్ని అందించారు. ఉచితంగా రక్త పరీక్షలు, ఈసీజీ, గుండె పరీక్షలు అవసర మైన వారికి మందులు అంద జేశారు. గుండె స్పెషలిస్ట్ డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ చెస్ట్ పెయిన్ వచ్చినపుడు వెంటనే ఈసీజీ తీపించు కోవాలని, అది గ్యాస్ నొప్పి, కండరాలు నొప్పు అని నిర్లక్ష్యం చేయకూడదని, షుగర్ బీపీ ఉన్నవారు మందులు వాడుతూ కంట్రోల్లో ఉంచు కోవాలని అన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని రకాల ఆపరేషన్లు కామాక్షి కేర్ హాస్పిటల్లో ఉచితంగా చేస్తారన్నారు. శిబిరంలో రోటరీ క్లబ్ క్షీరపురి చీరాల ప్రెసిడెంట్ నన్నపనేని రామకృష్ణ, నాగ మల్లేశ్వ రరావు రోటరీ క్లబ్ సభ్యులు, హాస్పిటల్ జనరల్ మేనేజర్ తాడివలస సురేష్,పాల్గొన్నారు.

మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

- డీవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

విశాలాంధ్ర - చీరాల : రాష్ట్రంలో 10 లక్షలపైగా నిరుద్యోగులు డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురు చూస్తుంటే కేవలం 6100 పోస్టులు మాత్రమే భర్తీ కు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు ప్రచారం జరుగు తుందని దీనిని మెగా డీఎస్సీగా మంత్రులు ప్రకటిస్తున్నారని ఇది మెగా డీఎస్సీ కాదు దగా డీఎస్సీఅని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి గుమ్మల రామన్న అన్నారు.బుధవారం స్థానిక లూథరన్ కళాశాలలోడివైఎఫ్ఐ చీరాల ప్రాంతీయ కార్యదర్శి పి సాయిరాం అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్న, సాయిరాంలు మాట్లాడుతూ చీరాల సెయింట్ మార్క్స్ జూనియర్ కళాశాలలో ప్రజా సంఘాలు కళాశాల నిర్వాహకులు గ్రూప్ 2 అభ్యర్థులకు స్వచ్ఛందంగా గ్రూప్ 2 ఉచిత కోచింగ్ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా నిరుద్యోగులను దృష్టిలో ఉంచుకొని 25 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు భగవాన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

మోదీ పోవాలి రాహుల్ ప్రధాని కావాలి

- దేవరపల్లి రంగారావు

విశాలాంధ్ర - చీరాల : దేశం సుభిక్షగా ఉండాలంటే మోడీ పోయి రాహుల్ ప్రధాని కావాలని చీరాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దేవరపల్లి రంగారావు అన్నారు.బుధవారం చీరాల ఇవాంజెలికల్ చర్చిలో పాస్టర్ పీటర్ రమేష్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దేవరపల్లి రంగారావు అధ్యక్షతన దళిత క్రైస్తవుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవరపల్లి రంగారావు,శీలంమౌర్యలు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ లక్షణాలైన లౌకిక స్ఫూర్తి కావాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలన్నారు. కాంగ్రెస్ రావాలని రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి చేసేందుకు దళిత క్రైస్తవులు ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు పేర్లి బుజ్జిరాజు, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు, కర్రెద్దుల సురేష్, బాపట్ల జిల్లా ప్రతినిధి మేరుగ రమేష్ బాబు, బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి జూటూరి కుమార్, రాష్ట్ర యువజన కార్యదర్శి చార్లెస్ బన్నీ, యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దేవరపల్లి అరవింద్, జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ కేవీ ప్రసాద్,బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు, బండ్లమూడి విజయ్ కుమార్, చీరాల పట్టణ అధ్యక్షులు దాసి పీటర్ రమేష్, చీరాల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పందరబోయిన సుబ్రహ్మణ్యం, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు,చీరాల మండల అధ్యక్షులు యర్రాకుల శ్రీనివాసరావు, వేటపాలెం మండల అధ్యక్షులు యెనుముల సూర్య ప్రదీప్, చీరాల నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు పీటర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకల్లో కరణం, హనిమిరెడ్డి

విశాలాంధ్ర - బల్లికురవ : మండల పరిధిలోని కొప్పెరపాడు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మక్కెన రామారావు మనవడు పర్షిత్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. చీరాల శాసనసభ్యులు కరణం బలరాం కృష్ణమూర్తి అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పానెం హనిమిరెడ్డి పాల్గొన్నారు. చిన్నారి పర్షిత్ ను ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కొమ్మినేని వారిపాలెం సొసైటీ అధ్యక్షులు దరిశి రామకృష్ణయ్య, ఎస్ ఎల్ గుడిపాడు సర్పంచి పసల అంజలి నాగేశ్వరరావు, ఏల్చూరి రవీంద్ర బాబు, జేసిఎస్ మండల కన్వీనర్ టి నరేష్ పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్లు తొలగింపు

విశాలాంధ్ర - బల్లికురవ : భాష రమ్యం సేవే గమ్యం నినాదంతో సొంత గ్రామాలకు ఎంతో కొంత సేవ చేయాలని లక్ష్యంతో కొందరు యువకులు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) ఏర్పాటుచేసి గ్రామాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల పరిధిలోని వల్లపల్లి గ్రామం నుండి వరపర్లకు వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా చిల్ల చెట్లు పెరిగి రోడ్డు పైకి రావడంతో వాహన చోదకులు పొలాలు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లను తొలగించేందుకు వల్లాపల్లి గ్రామానికి చెందిన పత్తిపాటి వెంకటరావు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్) నాట్స్ ప్రెసిడెంట్ నూతి బాపయ్య చౌదరి, నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ మాదాల రాజేంద్ర బాబు దృష్టికి సమస్యను తీసుకువెళ్లాడు. దీంతో ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో మన గ్రామం మన బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఐదు కిలోమీటర్ల మేర రోడ్డుకు ఇరువైపుల ఉన్న చిల్లా చెట్లను పూర్తిగా తొలగించారు. దీంతో వాహన చోదకులు గ్రామస్తులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాదాల సాంబయ్య, మండలపు సుధాకర్,బొలినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

రాజాల ఆదిరెడ్డిని కలిసిన దివ్యాంగుల సంఘం

విశాలాంధ్ర-కనిగిరి : ప్రకాశం జిల్లా వైసిపి అధికార ప్రతినిధి రాజాల ఆదిరెడ్డిని సాయి కృష్ణ దివ్యాంగుల సంక్షేమ సంఘం బృందం బుధవారం కలిశారు. అధ్యక్షుడు దోసపాటి నరసయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషిచేసిన వ్యక్తి రాజాల ఆదిరెడ్డిని ఆయన అనారోగ్యం నుంచి త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాజాల ఆదిరెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు నా వంతు సహకారాలు ఉంటాయని తెలిపారు.

జనవరి పండుగలో అశోక్‌బాబు

విశాలాంధ్ర - వేమూరు : నూతన సంవత్సరంలో జరుపుకునే జనవరి పండుగ వేడుకల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు పాల్గొన్నారు. వేమూరు నియోజకవర్గంలో పలు చర్చిలలో జరిగిన జనవరి పండుగ వేడుకల్లో పాల్గొని ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘస్తులకు జనవరి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. వేమూరులోని లూథరన్ చర్చి, అంబేద్కర్ నగర్లోని సాల్వేష్టర్ ఆర్మీ చర్చి జనవరి పండుగ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సత్కరించారు. ఆయనతోపాటు వేమూరు ఎంపీపీ ఎల్లమాటి మోహనరావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొల్లిముంత ఏడుకొండలు, గాజుల చిన్న భాను, వరహా పురం పిఏసిఎస్ అధ్యక్షులు తాడికొండ శీను బాబు, కెప్టెన్ శీను, బుల్లి ముంత వెంకటేశ్వరరావు, నరేష్ బాబు పాల్గొన్నారు.

రసాభాసగా మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశం

- బడ్జెట్ ప్రతులను రెండు రోజులు ముందుగా ఇవ్వాలని కౌన్సిలర్ల అసహనం
- బడ్జెట్ పై చర్చించని కౌన్సిలర్లు ఆమోదం తెలపకుండానే బయటకు వచ్చిన వైస్
- చైర్మన్ పలువురు కౌన్సిలర్లు
- బడ్జెట్ ఆమోదంపై గందరగోళం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మున్సిపల్ వార్షిక బడ్జెట్ గతేడాది సవరించబడిన బడ్జెట్ అంచనాల సమావేశం రసాభాసగా సాగింది. బుధవారం మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బడ్జెట్ కాపీలోని అంశాలను మేనేజర్ ప్రసాద్ చదివి వినిపించారు. మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎక్కువ భాగం బడ్జెట్ లోని నగదును నీటి సరఫరా చేయటానికి ఖర్చుకావడం బాధాకరమని పేర్కొన్నారు. రోజుకు ఒక లక్ష చొప్పున ఏడాదికి రూ. 3.60 కోట్లు ఖర్చు అవుతుందన్నారు. గతం లో రోజుకి 450 ట్రిప్పుల ట్యాంకర్లతో నీళ్లు సరఫరా చేసేవారని, మా పాలకవర్గం అధికారంలోకి వచ్చిన తర్వాత 150 ట్రిప్పులకు తగ్గించామని తెలిపారు. డీప్ బోర్లతో పైపులైన్ల ద్వారా నీటిని సరఫరా చేసి ప్రజలకు నీటి ఎద్దడి లేకుండా చొరవ చూపమన్నారు. నీటికే ఖర్చు చేయగా మిగిలిన నిధులు వేతనాలకు సరిపోవటంతో అభివృద్ధి పనులకు నిధులు లేవన్నారు. వార్షిక బడ్జెట్‌ను ఆమోదం తెలపాలని కౌన్సిల్ సభ్యులను కోరారు. ఈ క్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ దేవకి రాజీవ్ మాట్లాడుతూ మున్సిపల్ సిబ్బంది మంగళవారం రాత్రి బడ్జెట్ ప్రతులు ఇచ్చి ఈరోజు ఆమోదం తెలపమంటే ఎలా..? అని ప్రశ్నించారు. బడ్జెట్ కాపీలు చదివి అర్థం చేసుకోవడానికి రెండు రోజులు పడుతుందని అసహనం వ్యక్తం చేశారు. వైస్ చైర్మన్ పులి శాంతి మాట్లాడుతూ బడ్జెట్ రూపకల్పన చేసేటప్పుడు తమకు సమాచారం ఇవ్వకుండా ఇప్పుడు ఆమోదం తెలపమంటే ఎలా అంటూ ..ఆగ్రహం వ్యక్తం చేశారు. సాధారణ సమావేశాలకు సంబంధించి అజెండా కాపీలను రూపొందించేటప్పుడు కూడా తమకు సమాచారం ఇవ్వాలని ఎన్నిసార్లు చెప్పినా మీలో మార్పు లేదని మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌన్సిలర్ శ్రీరామ సతీష్ మాట్లాడుతూ గత ఏడాది మిగులు బడ్జెట్ వివరాలు అధికారులు తెలపాలని కోరారు. మేనేజర్ ప్రసాద్ మాట్లాడుతూ కార్యాలయంలో అకౌంటెంట్ లేని కారణంగా సమయం తక్కువగా ఉండటం వలన ముందస్తుగా బడ్జెట్ కాపీలను అందించలేకపోయామని వివరణ ఇచ్చారు.

బడ్జెట్ చర్చించక, ఆమోదం తెలపక వెళ్లిపోయిన వైస్ చైర్మన్, పలువురు కౌన్సిలర్లు :

మున్సిపల్ సమావేశంలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ కు ఆమోదం తెలపకుండా మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, కౌన్సిలర్లు దీప్తి, పెన్నా నాగమ్మ, దేవకి రాజీవ్ లు సమావేశం నుంచి బయటకు వెళ్లిపోయారు. కొంతమంది కౌన్సిలర్లు బడ్జెట్ పై వారి అభిప్రాయం చెప్పకుండా.. చర్చించకుండా .. ఆమోదం తెలపకుండా బయటకు వెళ్లిపోయారు.

బడ్జెట్ ఆమోదంపై గందరగోళం :

కొంతమంది కౌన్సిలర్లు సమావేశానికి వచ్చి సంతకం చేసినప్పుడే ఆమోదం అయిపోయిందని ఇక ప్రత్యేకంగా తెలిపేదేముందంటూ చెబుతూ వెళ్ళగా, మరి కొంతమంది ఆమోదం తెలపలేదు అంటూ.. చెప్పటంతో గందరగోళం నెలకొంది. తర్వాత కొద్దిసేపటికి వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ సమావేశం అయ్యారు. సమావేశానంతరం మున్సిపల్ వార్షిక బడ్జెట్ ఆమోదం తెలిపింది..? తెలపనిది..? ప్రకటించకుండా పాలకవర్గ సభ్యులు అక్కడ నుంచి వెళ్లిపోవడం కొసమెరుపు. సమావేశంలో పాలకవర్గ సభ్యులతో పాటు మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నా రాయణ రావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నారా భువనేశ్వరి ఫ్లెక్సీలు ధ్వంసం

విశాలాంధ్ర- టంగుటూరు: టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజం గెలవాలి కార్యక్రమానికి టంగుటూరు విచ్చేస్తున్న సందర్భంగా టీడీపీ స్వాగత ఫ్లెక్సీలను మంగళవారం రాత్రి టోల్‌ప్లాజా వద్ద ఏర్పాటుచేశారు. ఎటువంటి సమాచారం లేకుండా ఫ్లెక్సీలను తొలగించడంతో తెలుగుదేశం కార్యకర్తలు తిరిగి ఏర్పాటుచేసుకుంటుండగా టోల్‌ప్లాజా సిబ్బంది దురుసుగా ప్రవర్తిస్తు దుర్భాలాషలాడారు. దీంతో కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. టీడీపీ జరుగుమల్లి మండలాధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, టంగుటూరు పట్టణాధ్యక్షులు కామని నాగశ్రీను లు అధికారపార్టీవారు ఏమిచేసిన మీకు సమ్మతమే, తమ పార్టీ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు తొలగించడం దుర్మార్గమని, మీకు ఏమైనా అభ్యంతరం ఉంటే తొలగించాలి కానీ ధ్వంసం చేయడం ఏమిటని టోల్‌ప్లాజా సిబ్బందిని ప్రశ్నించారు. అధికారపార్టీ తొత్తులుగా మారి తెలుగుదేశంపార్టీ ఫ్లెక్సీలను కక్షపూరితంగా ధ్వంసం చేయడం సబబుకాదని హెచ్చరించారు.

వ్యవసాయ శాఖ జేడీ సత్తార్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో కోమటిగుంట షేక్ అబ్దుల్ సత్తార్ ఉద్యోగ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండే వ్యక్తిత్వం కలిగి వృత్తినే దైవంగా భావించి వ్యవసాయ శాఖలో గత 32 సంవత్సరాలుగా సేవలందించటం శుభపరిణామం అన్నారు. జిల్లాలోని రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లాలోని రైతులకు సూచనలు, సలహాలు అందించి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం అడిషనల్ డైరెక్టర్ వినయ్ చందు, ఏవోలు కృపాదాస్, శ్రీధర్, విజయభారతి, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, మురళి, జిల్లా వ్యవసాయ అధికారులు, బాపట్ల జిల్లాలోని వ్యవసాయ సిబ్బంది, ఆర్డీవో కె. రవీంద్ర హాజరయ్యారు.

ఆరోగ్యానికి రక్ష జగనన్న సురక్ష

- మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య

విశాలాంధ్ర-గిద్దలూరు : జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరి ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. బుధవారం పట్టణంలోని యాదవ బజార్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణ యందు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ 2 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబంలోని ప్రతి వ్యక్తి అనారోగ్య లక్షణాలను గుర్తించి సరైన ఆరోగ్యాన్ని అందించే దిశగా రాష్ట్ర ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్య రక్షణను అందించడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు.

కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఉయ్యాల శ్రీనివాసరావు, వైసీపీ నాయకులు పరుచూరి నాగేశ్వరరావు, కోట గడ్డ, నంద్యాల రోడ్డు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు షరీఫ్,భార్గవ్ రెడ్డి ఇతర వైద్యసిబ్బంది, తది తరులు పాల్గొన్నారు.

చింతాయపాలెం హైస్కూల్‌కు రేసింగ్ సైకిల్ అందజేత

- రూ.2.5 లక్షల విలువైన సైకిల్ అందజేసిన కేర్ సంస్థ

విశాలాంధ్ర - కర్లపాలెం : మండలంలోని చింతాయపాలెం హైస్కూల్ కు కర్లపాలెం కేర్ స్వచ్ఛంధ సంస్థ రూ. 2.5 లక్షల విలువైన ఇంటర్నేషనల్ రేసింగ్ సైకిల్ బహుకరించారు. హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థిని పిట్టు అనురాధ రెడ్డి సైక్లింగ్‌లో ఇటీవల జాతీయస్థాయిలో బంగారు పతకం సాధించారు. ఈ నేపథ్యంలో సైక్లింగ్ పోటీలో జాతీయ స్థాయికి మరి కొంతమంది విద్యార్థులు ఎదిగేలా తమ స్వచ్ఛంద సంస్థ తరపున ఈ రేసింగ్ సైకిల్ బహుకరించినట్లు సంస్థ అధ్యక్షులు మోపర్తి జాన్ తెలిపారు. సమాజంలో ప్రభుత్వ పాఠశాలల పట్ల మక్కువ పెరగాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం శుభసూచకం అన్నారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. తమ సంస్థ ద్వారా క్రీడాకారులకు చేయూత నందించేందుకు ఎప్పుడు సిద్దంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ సంస్థ అధ్యక్షురాలు సృజన భారతి, మిషన్స్ డైరెక్టర్స్ స్టీవ్ కాలిన్స్, హై స్కూల్ ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు పుష్పేంద్ర రెడ్డి, పి.ఈ.టి ఎం. గోపి, ఉపాధ్యాయులు పద్మ కుమారి, డేవిడ్, స్కూల్ విద్యా కమిటీ సభ్యులు, గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని తల్లిదండ్రులు పిట్టు సుబ్బారెడ్డి, నాగలక్ష్మి, గ్రామ పెద్దలు, తదితరులు ఉన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు: వైసీపీ నాయకులు 38వ డివిజన్ కు చెందిన కొట్టె వెంకటేశ్వర్లు,29వ డివిజన్‌కు చెందిన పోతంశెట్టి దుర్గా ప్రసాద్ పాటు సుమారుగా వంద కుటుంబాలు ఆ పార్టీని వీడి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆధ్వర్యంలో టీడీపీలోకి చేరారు. చేరిన వారికి జనార్ధన్ తెలుగుదేశం పార్టీ కండువాలను వేసి పార్టీలోకి ఆహ్వానించారు, మా మద్దతు జనార్ధన్ కే ఉంటుందని రాబోయే ఎన్నికల్లో గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు అభివృద్ధి కోసం మీరంతా పార్టీలోకి రావడం చాలా సంతోషకరం, మీకు ఎప్పుడు అందుబా టులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమం లో మంత్రి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, కమ్మ వెంకటేశ్వర్లు, బండారు మదన్, షైక్ కపిల్ బాషా, పసుపులేటి సునీత తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు కోసం ఒక రోజు దీక్ష

- గుదే రాజారావు, పర్రె కోటయ్య





విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పోలీసులకు వారాంతపు సెలవు అమలు చేస్తామని వైసీపీ ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయకుండా కాలం దాటేస్తున్న నేపథ్యంలో ఒక రోజు దీక్ష చేయనున్నట్లు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కన్వీనర్ గుదే రాజారావు, అఖిల భారత గిరిజనుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య తెలిపారు. బుధవారం ఇరువురు మీడియాతో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పోలీసులుకు వారంతపు సెలవులు అమలుకు ఆదేశాలు గొప్పలు చెప్పుకుని ప్రచారం చేసుకుందని తెలిపారు. అయితే 5 ఏళ్లు గడుస్తున్న నేటికి అమలు చేయకుండా పోలీసులపై కపట ప్రేమ చూపిందన్నారు. పోలీసు శాఖలో ఉద్యోగులకు సంబంధించిన పిల్లల వివాహాలు ఆపద సమయంలో అండగా నిలిచే జీపీఎఫ్ నిధులకు సంబంధించిన సొమ్ము కోసం దరఖాస్తు చేసుకున్న అందని పరిస్థితి నెలకొందన్నారు. ఇంటి నిర్మాణం వంటి వాటి కోసం ఇచ్చే భద్రత రుణాల మంజూరులో పోలీసు శాఖ ఉద్యోగులకు తీవ్ర నిరాశ మిగులుతుందన్నారు. వీటితో పాటు అనేక సమస్యలతో పోలీసులు నిత్యం సతమతమవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై పోలీస్ కుటుంబాలు తీవ్ర ఆగ్రహంగా ఉన్న పరిస్థితి ఉందన్నారు. పోలీసుల విషయంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ప్రజల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిందన్నారు. ఒక్కో ఉద్యోగికి సుమారు రూ. లక్ష నుంచి రూ. లక్షన్నర వరకు టిఎ, సరెండర్ లీవ్స్, ఇతర బకాయిలు ఉన్నట్లు చెబుతున్నారన్నారు. పోలీసు సిబ్బంకి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పోలీసు శాఖ సిబ్బందికి వారంతపు శెలవులు అమలు చేయాలని వారికి రావాల్సిన బెనిఫిట్స్ అమలు చేయాలని కోరుతూ తాము శాంతియుతంగా నిరసన చేయనున్నట్లు వారు తెలిపారు.

ఆల్ ప్రజా పార్టీ పార్లమెంటరీ క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులుగా బాబురావు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆల్‌ప్రజాపార్టీ పార్లమెంటరీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం అధ్యక్షులుగా తుమాటి బాబురావును నియమించినట్లు ఆ పార్టీ సిడబ్ల్యుసి మెంబర్ నేరెళ్ల కోటేశ్వరరావు తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుండి సామాజిక సేవా కార్యక్రమాల్లో చూపిన ఆసక్తి గుర్తించి వారికి బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తుమాటి బాబురావు మాట్లాడుతూ ఆల్ తెలుగు ప్రజా పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ఐఆర్ఎస్ కటికల శివభాగ్యరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం బాపట్ల పార్లమెంట్ యువజన విభాగం అధ్యక్షులుగా కటికల మోషే ని సిడబ్ల్యుసి మెంబర్ ఎం పద్మ నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కటికల శివ భాగ్య రావు మాట్లాడుతూ అనంతరం పార్లమెంట్ పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో మండలాల్లో సాధ్యమైనంత త్వరగా పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఆల్ తెలుగు ప్రజా పార్టీ ముఖ్య సంకల్పం అయిన పార్టీ ప్రధాన ఉద్దేశాలు అయినా 10 ఆశయాలు 9 ప్రగతి వరాలు 12 గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు.

టీడీపీ పథకాలతో అన్ని వర్గాలకు సంక్షేమం

- గిద్దలూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి మ్యానిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలతో అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతుందని గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజలకు తెలియచేశారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గిద్దలూరు మండలం ఆదిమూర్తిపల్లె పంచాయతీలో పర్యటించిన అశోక్ రెడ్డి ముందుగా గ్రామంలోని ప్రజలను కలుసుకొని అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టోలోని అంశాలను మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామ సభలో వారు మాట్లాడుతూ నాడు తెలుగుదేశం హయాంలో ప్రజల వద్దకే పాలన అనే నినాదంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తే, నేడు అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నిరంకుశ విధానాలతో ప్రజాదోపిడీ పాలన చేస్తున్నాడని రైతులకు, మహిళలకు, యువతకు ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా రాష్ట్ర భవిష్యత్తును గాలికి వదిలేసి రాష్ట్ర సంపదను దోచుకుంటున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఏమి అభివృద్ధి చేశారని వైసీపీ పాలకులు ఓట్లు అడగటానికి ప్రజల వద్దకు వస్తారని ప్రశ్నించారు. అన్నీ వర్గాల ప్రజలకు సంక్షేమం జరగాలన్న, గ్రామాలు అభివృద్ధి చెందాలన్న రాబోయే ఎన్నికల్లో టీడీపీ జనసేన లకు మద్దతుగా నిలిచి గిద్దలూరు నియోజకవర్గంలో నాకు సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నబోయిన అరుణ కుమారి, చెన్నబోయిన రామకృష్ణ యాదవ్, మండల అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దూదేకుల నరసింహులు స్థానిక టీడీపీ నాయకులు చింతంరెడ్డి పెద్ద బుజ్జిరెడ్డి, తిరుమలరెడ్డి, పర్వత మహేశ్వర రెడ్డి, మార్తాల కొండారెడ్డి, సంధ్యాల నాగిరెడ్డి, గానుగపెంట రామయ్య, చింతంరెడ్డి నారాయణరెడ్డి, దూదేకుల మౌలాలి, దూదేకుల హుస్సేన్, చెన్నబోయిన మురళీకృష్ణ, బాలకృష్ణ, చింతంరెడ్డి సుబ్బారెడ్డి ముండ్లపాడు సర్పంచ్ కడియం శేషగిరిరావు, కర్నాటి రామసుబ్బారెడ్డి, బీసీ నాయకులు కూసుమాల మహానంది యాదవ్, మాజీ సర్పంచులు బోధనబోయిన గోపాల కృష్ణ, వలపనూరి ప్రసాద్, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, మందగిరి రంగస్వామి, నంది శ్రీను, తాటగిరి ప్రభాకర్, మండల తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యకర్తలకు కుటుంబానికి అండగా టీడీపీ

- నారా భువనేశ్వరీ

విశాలాంధ్ర-టంగుటూరు: నిజం గెలవాలి కార్యక్రమానికి టంగుటూరు విచ్చేసిన నారా భువనేశ్వరి ప్రతి టీడీపీ ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామిలు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి కి స్థానిక టోల్‌ప్లాజా వద్ద పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక గుండెపోటుతో మృతి చెందిన దుగ్గినేని అరుణ్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించటానికి వెళ్లారు. నారా భువనేశ్వరితో పాటు టీడీపీ రాష్ట్రఉపాధ్యక్షులు ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు, సంతనూతలపాడు మాజీ శాసనసభ్యులు బి.ఎన్.విజయకుమార్, ఎమ్మెల్సీ అనురాధ పార్టీ కార్యకర్తలతో కలిసి దుగ్గినేని అరుణ్‌కుమార్ నివాసానికి చేరుకుని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం అరుణకుమార్ తల్లి దుగ్గినేని సులోచనకు మీ కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని ధైర్యంచెప్పి ఓదార్చారు, వారికి 3లక్షలరూపాయల చెక్కును అందజేసారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు, జరుగుమల్లి కొండపి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్ జైలు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-గిద్దలూరు : స్థానిక సబ్ జైలును అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ ఆకస్మిక తనిఖీ చేశారు. 9 మంది మగ ఖైదీలు, 1 ఆడ ఖైదీ ఉన్నారు. వారి కేసు వివరాలుఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఏదైనా కేసులో న్యాయవాదిని నియమించుకొనే ఆర్థిక స్థోమత లేని వారికి ఉచితంగా మండల న్యాయ సేవాధికారసంస్థ ద్వారా న్యాయ వాదిని నియమిస్తామని తెలిపారు. క్షణికావేశంలో చేసే తప్పులకు మీరు జైలుకు రావాల్సి వచ్చిందని, అందువలన మీ కుటుంబ సభ్యులు ఇబ్బందులకు గురి అవుతున్నారని,ఇక మీదట ఇలాంటి తప్పులు చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జైల్ ఇంచార్జి సూపరెండెంట్ రవీంద్ర నాథ్ న్యాయవాదులు ఎం.పిచ్చయ్య, యస్.కె.ఫాజిల్, కె.జనార్ధన్ పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు పాల్గొన్నారు.అనంతరం జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో బుధవారం వీధి బాలల దినోత్సవం సందర్భంగా గిద్దలూరు లోని అర్బన్ కాలనీ నందు ప్యానల్ న్యాయవాధులు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎం.పిచ్చయ్య, యస్.కె.ఫాజిల్,కె.జనార్ధన్,కోర్ట్ కానిస్టేబుల్ ఏ.ప్రసాద్, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి. మధుసూధనరావు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తల కుటుంబానికి అండగా ఉంటా

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రంలో న్యాయం గెలవాలి కార్యక్రమంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా భువనేశ్వరి దర్శి పట్టణంలో చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టు కోలేక మృతి చెందిన దర్శి ఎస్సి కాలానికి చెందిన తురిమెల్లా పరిశుద్ధరావు కుటుంబసభ్యులను కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు అనంతరం తక్షణ ఆర్థిక సహాయం కిందమూడు లక్షల రూపాయలు చెక్కును అందించారు. భువనేశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షసి పాలన జరుగుతుందని అంతం పలకాలని అందుకు ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని అన్నారు. 2024 ఎన్నికల్లో న్యాయం గెలుస్తుందని చెప్పారు. అనంతరం వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శిబిరం వద్ద కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, జనార్ధన్, గోరంట్ల రవికుమార్, నారపు శెట్టి పాపారావు, శోభారాణి, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారం శెట్టి పిచ్చయ్య, జనసేన దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ కొట్టుకు రమేష్ బాబు, జనసేన నాయకులు గరికిపాటి వెంకట్ పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జ్ఞాపకం అందజేసిన శోభారాణి :

న్యాయం గెలవాలి కార్యక్రమానికి దర్శి వచ్చిన నారా భువనేశ్వర్‌కి దర్శి మహిళా నాయకురాలు శోభారాణి జ్ఞాపికను అందించారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టి విజనరీ నాయకుడు చంద్రబాబును ముఖ్యమంత్రిగా చూడాలని ఆమె భువనేశ్వర్‌తో అన్నారు. మీ అందరి ఆశీస్సులు ఉంటే జరుగుతుందని భువనేశ్వరి చెప్పారు.

గుంటి గంగ దేవాలయంలో నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-తాళ్లూరు : నిజం గెలవాలి- నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి దేవి బుధవారం మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన గుంటి గంగ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కొసనా గురుబ్రహ్మం, దేవాదాయ శాఖ ఈవో కార్తీక్ తదితరులు ఆమెను సాంప్రదాయ బద్ధంగా దేవాలయంలోనికి స్వాగతం పలికారు. అనంతరం ఆమె దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, దర్శి మాజీ శాసనసభ్యులు నారపు శెట్టి పాపారావు ,మున్సిపల్ చైర్మన్ నారపు శెట్టి పిచ్చయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్ల రవికుమార్ ,జనసేన పార్టీ నాయకులు వెంకట్, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ అహింసా సిద్ధాంతం ప్రపంచానికి ఆదర్శనీయం

విశాలాంధ్ర-చీమకుర్తి : మహాత్మా గాంధీ అహింసా సిద్ధాంతం ప్రపంచానికి ఆదర్శనీయంమని, చీమకుర్తి లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి ఆధ్వర్యంలో 76వ గాంధీ వర్ధంతి సభలో పాల్గొన్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ చీమకుర్తి లైన్స్ క్లబ్ వారు మహాత్మా గాంధీ వర్ధంతిని రోజూ పలు సేవా కార్యక్రమాలతో పాటు కుష్టు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల కుటుంబాలకు సహాయ శిబిరం నిర్వహించడం ఆ అభినందనీయమని అన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం కృపానందం మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో చీమకుర్తి లైన్స్ క్లబ్ అధిక సంఖ్యలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. ఈ సభకు విచ్చేసిన పూర్వ లైన్స్ డిస్టిక్ గవర్నర్ విజయ్ కుమార్ రెడ్డి, చీమకుర్తి మున్సిపల్ చైర్మన్ గోపవరపు రాజ్యలక్ష్మి, లైన్స్ అడ్వైజర్ చలువాది బద్రీనారాయణ,లైన్స్ డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ కోటా శ్రీనివాసరావు లైన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ ఆర్. లక్ష్మీనారాయణ మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మారం వెంకారెడ్డి, జెడ్పిటిసి వేమా శ్రీనివాసరావుకి, తదితరులు మాట్లాడారు అనంతరం కుష్టు ఎయిడ్స్ వ్యాధి బాధితుల కుటుంబాలకు వారికి కంచాలు గ్లాసులు బట్టలు కూడిన కిట్లను అందజేశారు ఇద్దరు మహిళలకు జీవనోపాధి కుట్టుమిషన్లు ఇచ్చారు కార్యాలయానికి మైక్ సెట్ అందజేశారు .పలు గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులకు టాప్స్ బహుకరించారు. చీమకుర్తిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ డైరెక్టర్ చదివాది రమేష్ జోన్ చైర్మన్ అనుదీప్ లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి అధ్యక్షుడు నూనె హేమ సుందరం కార్యదర్శి ఎస్ అంజిరెడ్డి ,కోశాధికారి చలవాది పార్థసారథి గెలాక్సీ క్లబ్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల ప్రసాదు, ఆలపాటి నరసింహారావు, గోపవరం చంద్రశేఖర్,ఎమ్. రాంబ్రహ్మం,ఎమ్మె బాషా ఆరోగ్య కార్యకర్త జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మద్యం తరలిస్తున్న నలుగురు అరెస్ట్

విశాలాంధ్ర-త్రిపురాంతకం : త్రిపురాంతకం మండలంలో 200 మద్యం బాటిళ్లు తరలిస్తున్న 4 వ్యక్తులను సెబ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.వై పాలెం సెబ్ సీఐ నాగేశ్వరావు తెలిపిన వివరాల ప్రకారం త్రిపురాంతకం మండలంలో కొందరు వ్యక్తులు మద్యం బాటిళ్లు తరలిస్తున్నట్లు తమకు సమాచారం అందింది.దీనితో నాగేశ్వరావు తమ సిబ్బంది వీరి అదుపులోకి తీసుకునేందుకు వ్యూహం పుని వీరిని అదుపులోకి తీసుకున్నారు.వీరి వద్దనుండి 200 మద్యం బాటిళ్లు అవి తరలిస్తున్న 2 ద్విచక్ర వాహనాలు స్వాధీన పరచుకున్నారు. నాగేశ్వరావు మాట్లాడుతూ ఎక్కడైనా మద్యం అక్రమంగా తరలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని మీ పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ దాడులలో యస్ ఐ మోహన్ కానిస్టేబుల్ రమేష్,శ్రీనివాస్ పాల్గొన్నారు.

భువనమ్మకు స్వాగతం పలికిన గరికపాటి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు చలించి మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు పరామర్శించేందుకు దర్శి వచ్చిన భువనేశ్వరిని జనసేన నాయకులు గరికపాటి వెంకట్ మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన నగర పంచాయతీ కమిషనర్

విశాలాంధ్ర-గిద్దలూరు : నెల్లూరు జిల్లా నాయుడుపేట నుండి గిద్దలూరు కమిషనర్‌గా బదిలీపై వచ్చి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన ఉయ్యాల శ్రీనివాసరావు నియోజవర్గ శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబును బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నగర పంచాయతీలోని పలు విషయాలపై ఎమ్మెల్యే కమిషనర్ కు వివరించడం జరిగిందన్నారు.

హోంగార్డు కుటుంబాలకు అండగా పోలీస్ శాఖ

- ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పదవీ విరమణ పొందిన హోంగార్డులకు పోలీసు శాఖ అండగా ఉంటుందని బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన హెూమ్ గార్డు జీవి మహేశ్వర రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబద్ధతతో పని చేసిన హెూమ్ గార్డులకు అండగా ఉంటామన్నారు. శాఖాపరంగా రావలసిన బెనిఫిట్స్ అందించే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, ఎల్ గోపీనాథ్, ఎల్ మన్మధరావు, బి.శ్రీకాంత్ నాయక్ పాల్గొన్నారు.

వెంకయ్య నాయుడితో ఏలూరి రామచంద్రారెడ్డి భేటీ

విశాలాంధ్ర-మార్కాపురం : భారత ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడిని హైదరాబాద్‌లో బుధవారం ఎస్ ఆర్సీ లాబొరేటరీస్ మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ రాజకీయ నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి భేటీ అయ్యారు. వెంకయ్యకు కేంద్రం పద్మవిభూషణ్ ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణమని ఈ సందర్భంగా ఏలూరి అన్నారు. తెలుగు రాజకీయాలతోపాటుగా, దేశ రాజకీయాలకు విలువ నేర్పిన యోధుడు వెంకయ్య నాయుడు అంటూ ఆయన కితాబిచ్చారు. దేశ రాజకీయాల్లో వెంకయ్యనాయుడి వంటి విలక్షణ నాయకులు కొందరు మాత్రమే ఉంటారని, నిరంతరం ఆయన తెలుగు భాష అభివృద్ధి కోసం, తెలుగుజాతి కోసం పనిచేశారని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కీర్తించారు. సమకాలీన రాజకీయాలు విలువలతో ఉన్నప్పుడు దేశ ప్రజలకు మేలు జరుగుతుందని వెంకయ్య సూచనలు నేటికీ ఆదర్శమని ఈ సందర్భంగా ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఫార్మా రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణల గురించి ఏలూరి, వెంకయ్యకు వివరించారు. కొత్తగా ఫార్మా రంగం ఎలాంటి అడుగులు వేస్తోంది రీసెర్చ్ రంగంలో వస్తున్న మార్పుల గురించి ఏలూరి, వెంకయ్య నాయుడికి వివరించారు. రీసెర్చ్ ఎంతగా అభివృద్ధి చెందితే ప్రజలకు అంత మేలు జరుగుతుందని వెంకయ్య అన్నారని, డాక్టర్ ఏలూరి వివరించారు.

39 సార్లు రక్తదానం చేసిన అశోక్ రెడ్డి

విశాలాంధ్ర-కొమరోలు : కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన మేమున్నాం సేవాసమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి అనే యువకుడు 39సార్లు రక్తదానం చేసి రికార్డు సృష్టించాడు. గిద్దలూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో కాలు ఆపరేషన్ కొరకు ఓ మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో చల్లా అశోక్ రెడ్డి రక్తదానం చేసి ఆదుకున్నారు. ఇప్పటి వరకూ 39 సార్లు రక్తదానం, పలు సార్లు రక్తకణాలు ఇచ్చానని మునుముందు కూడా రక్త దానం చేస్తానని చల్లా అశోక్‌రెడ్డి చెప్పాడు. యువకులు అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఆపదలో ఉన్న వారిని రక్తమిచ్చి ప్రాణాలను కాపాడాలని చల్లా అశోక్ రెడ్డి యువతకు విజ్ఞప్తి చేశారు. రక్తదాతలు రక్తదానం చేయాలి అనుకున్న...రక్తం అవసరమైన ఈ నెంబర్లు సంప్రదించగలరు. చల్లా.అశోక్ రెడ్డి:- 9959954610 రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

నూతన మున్సిపల్ కమిషనర్‌ని కలిసిన బీజేపీ నాయకులు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు పట్టణానికి నూతనంగా నియామకం అయిన కమిషనర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి డాక్టర్ జేవీ నారాయణ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపి సెట్టి ఉదయ్ శంకర్,జిల్లా కార్య వర్గ సభ్యులు ము ప్పా రీ శ్రీనివాసులు,పట్టణ బీజేపీ ఉపాధ్యక్షుడు కొప్పర పు నాగేశ్వర రావు,పట్టణ బీజేపీ జనరల్ సెక్రెటరీ మునగ నూరి రామకృష్ణ, నియోజక వర్గ ఎస్సి మోర్చా ఇంఛార్జి బండారు జ య ప్రసాద్ మరియు బీజేపీ నాయకులు, కార్య కర్తలు పాల్గొనడం జరిగింది.

యధేచ్ఛగా గుట్కా వ్యాపారం

- మాఫియాను తలపించే విధంగా గుట్కా విక్రయాలు
- మత్తుకు బానిసవుతున్న యువత

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీ పల్లి మండలంలో నిషేధిత గుట్కా వ్యాపారం గుట్టుగా సాగుతోంది. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం గుట్కాల నిషేధం అమలు చేస్తున్నప్పటికీ.. కొందరు అక్రమార్కులు మాఫియాను తలపించే విధంగా గుట్కా సామ్రాజ్యాన్ని నడిపిస్తున్నారు. మాఫియా ఎత్తులు వేస్తూ.. నిషేధిక గుట్కాను కిరాణా షాపులకు చేరవేస్తున్నారు. ఏ అధికారులు దాడులు చేయకపోవడంతో ఇదే అదునుగా భావించి ఇస్తారాజ్యంగా వ్యాపారాన్ని కొనసాగిస్తుండడంతో గుట్కా వ్యాపారాన్ని అదుపు చేయలేకపోతున్నారు. నగర శివారులే అడ్డాలుగా ఈ వ్యాపారం యధేచ్ఛగా సాగుతోంది. కొందరు వ్యాపారులు తమ ఇళ్లనే స్థావరాలుగా మార్చుకొని వ్యాపారం చేస్తున్నారు. కనిగిరి నియోజకవర్గం లోని ఆరు మండలాల్లో పలు రహస్య ప్రాంతాలను కేంద్రాలుగా చేసుకొని వ్యాపారులు తమ గుట్కా సామ్రాజ్యాన్ని విస్తరింపజేస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని 2013 జనవరి 9వ తేది నుంచి ప్రభుత్వం గుట్కా, పొగాకు ఉత్పత్తుల పై నిషేధం విధించింది. గుట్కాలు విక్రయించడం చట్టరీత్యానేరం. వీటి వినియోగం ద్వారా గొంతు క్యాన్సర్ బారిన పడుతుండటంతో ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. అయితే ఈ నిషేధం ఎక్కడ కనిపించడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో బహిరంగంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. అధికారులు మాత్రం పట్టించుకోవడం విచారకరం. ప్రభుత్వం గుట్కా నిషేధాన్ని అమలు చేసే బాధ్యతను మూడుశాఖలకు అప్పగించింది. రెవెన్యూ, పోలీసు, ఆహార తనిఖీ అధికారులు సంయుక్తంగా గుట్కా విక్రయాలను అడ్డుకోవాల్సి ఉంది. కానీ రెవెన్యూ, ఆహార తనిఖీ అధికారులు చోద్యం చూస్తున్నారే తప్ప అరికట్టేందుకు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో గుట్కా వ్యాపారులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా వ్యాపారం సాగిపోతుంది. వీటి ధరలను మూడు, నాలుగింతలు చేసి విక్రయిస్తున్నారు. రూపాయికే విక్రయించాల్సిన గుట్కాను రూ 5, 10, 15 రూపాయలకు విక్రయిస్తున్నారు. మూడు రూపాయలకు విక్రయించాల్సిన పొగాకు ప్యాకెట్‌ను రూ.10 నుంచి 25 వరకు అమ్ముతున్నారు.

మత్తుకు బానిసవుతున్న యువత :

దేశంలో యువత మత్తుకు బానిస అవుతుంది. మరో 20 సంవత్సరాలలో యువత జీవితాలు ప్రశ్నర్థకంగా మారే అవకాశం లేకపోలేదు. మద్యం అధిక ధరలు కారణంగా మత్తుకు బనిసలు అవుతున్న యువత అడ్డదారిలో పయనిస్తుంది. అందులో బాగంగానే గంజాయి, గుట్కా గుడంబా, వైపు యువత అకర్షణకు గురవుతుంది. దీంతో వారి జీవితాలు నష్టపో తున్నాయి. అయితే మత్తుపదార్థాల అక్రమవ్యా పారులకు అధికార పార్టీ అండదండలు ఉండడం తో నిషేదించబడిన గుట్కా వ్యాపారం యథేచ్ఛగా నడుస్తోంది. దేశానికి ఎన్నేముకైన యువత పెడ దారిన పడుతూ మత్తు మాయలో పడి వారి అము ల్యమైన జీవితాలను అర్థంతరంగా ముగించుకుంటున్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి : ఉగ్ర

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్రంలో బీసీలు అభివృద్ధి సాధించాలంటే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తప్ప బీసీలు అభివృద్ధి సాధించలేరని కనిగిరి నియోజకవర్గం తెలుగుదేశం డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తాడేరుపల్లి బీసీ కాలనీలో జయహెూ బీసీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన మండల బీసీ సెల్ అధ్యక్షులు బాలకోటయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీల పరిస్థితి వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అధ్వానంగా తయారైందని పేరుకు బీసీ బీసీ అంటూ వారి నెత్తిన కుచ్చుటోపి పెడుతున్నారని ఎటువంటి అభివృద్ధి చేయకపోగా ఉపాధి కల్పించకుండా పేరుకు మాత్రం ఇది బీసీల ప్రభుత్వం అంటూ పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి ప్రసంగిస్తున్నారు తప్ప ఆ కుటుంబాలలో ఎటువంటి పురోగతి సాధించలేదని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు సరైన ఉద్యోగాలు లేక వలసలు పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కనిగిరి నియోజకవర్గంలో చూసుకుంటే ఎక్కడ అభివృద్ధి చెందినట్లు లేదని తెలుగుదేశం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి సాధిస్తామని అంతేకాకుండా గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు అభివృద్ధి చేసిన అమరావతిలో నేటికీ మన ముఖ్యమంత్రి కూర్చొని పరిపాలన సాగిస్తున్నారని చంద్రబాబు అభివృద్ధికి ఇదే నిదర్శనమని అన్నారు. ఈ క్రమంలో ముందుగా భారీ బీసీలతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శ్యామల కాశిరెడ్డి, నియోజ కవర్గం తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, మండల తెలుగు రైతు అధ్యక్షులు మీనిగా కాశయ్య, మండల టిడిపి అధికార ప్రతినిధి గంజి రాజశేఖర్ రెడ్డి, వెన్న రమణారెడ్డి బొబ్బ భూపాల్, చందా బాల కాశిరెడ్డి, కీసర రమణారెడ్డి, శ్రీను పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

నారా భువనేశ్వరి

విశాలాంధ్ర-ముండ్లమూరు : తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు పార్టీ కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ఆదుకునేందుకు ఎల్లవేళలా అండగా ఉంటుందని టిడిపి జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు నాయుడును అరెస్టు చేసి జైలులో పెట్టిన సమయంలో మనోవేదనకు గురై మృతి చెందిన కుటుంబాలను రాష్ట్రవ్యాప్తంగా నిజం గెలవాలి పేరుతో బాధిత కుటుంబాలను పరామర్శించేందుకు బుధవారం మండలంలోని సింగనపాలెం గ్రామానికి చేరుకున్నారు. సింగన్నపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త బత్తిన హనుమంతరావు (34) గుండెపోటుతో మృతి చెందారు. హనుమంతరావు కుటుంబ సభ్యులైన తల్లి సుబ్బాయమ్మ, తండ్రి అంజయ్యలను పరామర్శించారు. హనుమంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధైర్యంగా ఉండాలని పార్టీ అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుందని మాటిచ్చారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు మూడు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ముందుగా గ్రామంలోకి వచ్చిన ఆమెకు దర్శి నియోజకవర్గ టిడిపి నాయకులు గోరంట్ల రవికుమార్, దర్శి నియోజకవర్గ జనసేన నాయకులు గరికపాటి వెంకట్, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్, ఒంగోలు పార్లమెంటరీ అధ్యక్షుడు నూకసాని బాలాజీ, దర్శి నియో జకవర్గ టిడిపి పరిశీలకుడు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు స్వాగతం పలికారు. మాజీ టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు. మాజీ ఎంపీపీ మందలపు వెంకటరావు, టిడిపి జిల్లా కార్యవర్గ సభ్యుడు వల్లభనేని సుబ్బయ్య. మాజీ జెడ్పిటిసి వరగాని పౌలు, కొక్కెర నాగరాజు, వితలాపురం మాజీ సర్పంచ్ పాలేపోగు విజయరాజు, శంకరాపురం సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ సుంకర రాఘవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.